క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన న్యాయవాది జగన్నాథరెడ్డి


కలెక్టర్‌కు పూలమొక్క ఇస్తున్న న్యాయవాది జగన్నాథరెడ్డి

ఏలూరు (టూటౌన్): ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కోర్టు ప్రభుత్వ ప్లీడర్(జీపీ)గా నియమితులైన బి.జగన్నాథరెడ్డి బుధవారం కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పూల మొక్కను బహూకరించారు. కోర్టుల్లో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించే దిశగా పనిచేయాలని కలెక్టర్ తనకు సూచించినట్లు జగన్నాథరెడ్డి తెలిపారు.

బాలికా సంరక్షణ అందరి బాధ్యత


కార్యక్రమంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

ఏలూరు (టూటౌన్): బాలికా సంరక్షణతో భవితకు బాట వేయాలని బాల వికాస్ భారతి ఫౌండర్ ప్రెసిడెంట్ కట్టా సత్యనారాయణ అన్నారు. స్థానిక ఏవీఆర్‌విజ్ఞాన కేంద్రంలో బాల వికాస్ భారతి, ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాలల రక్షణ సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బాలికలకు పౌష్టికాహార ప్యాకెట్స్ అందజేశారు. కార్యక్రమంలో మానవత నాయకులు ఆలపాటి నాగేశ్వరరావు, న్యాయవాది కూనకృష్ణారావు, మాతృదేవోభవ సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ, పి.రత్నాకర్‌రావు, మేతర అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థినుల విజయం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆదికవి నన్నయ యూనివర్శిటీ పరిధిలోని కళాశాలల మధ్య నిర్వహించిన అంతర్ కళాశాలల హ్యాండ్ బాల్ పోటీల్లో నగరానికి చెందిన సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. ఈ జట్టు నుంచి డి.స్వాతి, జి.పునియా, కె.పావని, ఎల్ లీలా సరోజినిలు అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఆదికవి నన్నయ యూనివర్శిటీ జట్టుకు ఎంపికయ్యారు. వీరంతా త్వరలో కేరళ రాష్ట్రం కొట్టాయంలోని ఎంజీ యూనివర్శిటీలో నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొననున్నారు.

పథకాలతో పేదలకు మేలు


గుడివాకలంకలో మహిళలకు పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి


వేంపాడు - వట్లూరు రహదారికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

ఏలూరు రూరల్: సంక్షేమ పథకాలతో పేదలకు మేలు చేకూరుతోందని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గుడివాకలంకలో మంగళవారం రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం అనంతరం రాత్రి అక్కడే బస చేసిన ఎమ్మెల్యే బుధవారం గ్రామంలోనే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7 నుంచి ఇంటింటికీ వెళ్లి పథకాల అమలుపై లబ్ధిదారులను ఆరా తీశారు. విద్యాభివృద్ధికి నాడు - నేడు, అమ్మఒడి, కుల వృత్తుల వారికి జగనన్న తోడు తదితర పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ పెన్మత్స శ్రీనివాస రాజు, మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు, పార్టీ గ్రామాధ్యక్షుడు బలే బలరామయ్య, గ్రామ ఉపసర్పంచ్ రుక్మనంధమహరాజ్, కొల్లేరు నాయకులు పల్లెం ప్రసాద్, ముంగర సంజీవ్‌కుమార్, తేరా ఆనంద్, మండల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

వేంపాడు – వట్లూరు రహదారికి శంకుస్థాపన

పెదపాడు: దెందులూరు నియోజకవర్గంలోని రూ.300 కోట్లతో రహదారుల అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. జిల్లా పరిషత్, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే పెదపాడు మండలం వేంపాడు -వట్లూరు తారు రోడ్డు నిర్మాణానికి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ రెండున్నర కిలో మీటర్ల మేర నిర్మించే బీటీ రహదారి నిర్మాణం ఫిబ్రవరి 15తేదీలోగా పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించారు. కొక్కిరపాడు గ్రామంలో రహదారులన్నీ అభివృద్ధి చేశామన్నారు. సచివాలయం, హెల్త్ సెంటర్, 200 మందికి పైగా లబ్ధిదారులకు 5.50 ఎకరాలు కొని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేశామని చెప్పారు. గ్రామంలో ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మిస్తామన్నారు. స్కూళ్లను అభివృద్ధి చేశామని, 2.50 కిలో మీటర్లు సీసీ రోడ్లు నిర్మించామని, సచివాలయ భవనాలు నిర్మించామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మరీదు రెడ్డియ్య, ఎంపీటీసీ వీరంకి బుజ్జి, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, పార్టీ పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బీసీల పక్షపాతి సీఎం జగన్


ఎమ్మెల్యే నానికి పుష్పగుచ్ఛం అందిస్తున్న బీసీ సంఘాల నాయకులు

ఏలూరు (టూటౌన్): బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రెండో సారి ఎన్నికైన లక్కోజు రాజగోపాలాచారి, పలువురు బీసీ సంఘాల నాయకులు బుధవారం నానిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రతి ఒక్కరూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ రావాలని ఆకాంక్షిస్తున్నారని నాని చెప్పారు. కుల, మత, పార్టీలకు అతీతంగా ఏలూరులో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ రాజగోపాలాచారి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్, ఏలూరులో ఆళ్ల నాని సారధ్యంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. బీసీలంతా వైఎస్సార్‌సీపీ వెంటే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు నల్లపాటి కామేశ్వరరావు, ఈదలాడ నాని, గోరస మనీ, పాలచర్ల సతీష్, నల్లబాటి కిషోర్, బాయి వెంకట్రావు, కొండలప్రసాద్, కాళ్ల ఆది బాబు, ఉక్కు సూరి గోపాలకృష్ణ, కిలాడి బుజ్జి, అలమండ రామారావు, అప్పిరెడ్డి రంగ ముత్యాలు,పాల్గొన్నారు.

ఓటరు చైతన్య మాలిక కరపత్రం విడుదల


ఓటరు చైతన్య మాలిక కరపత్రం విడుదల చేస్తున్న జెడ్పీసీఈఓ రవికుమార్

ఏలూరు (టూటౌన్): జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్‌ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఓటరు చైతన్య మాలిక కరపత్రాన్ని జెడ్పీసీఈఓ ఆర్‌వీఎస్ఆర్ రవికుమార్ విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కుల, మతాలకు అతీతంగా, రాజ్యాంగ బద్ధంగా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించినట్టు చెప్పారు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ చేతులు మీదుగా బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డు స్వీకరించిన జెడ్పీసీఈఓ రవికుమార్‌కు అభినందనలు తెలిపారు. ఏఐఏవైఎస్ నాయకులు కొరబండి బాబూరావు, పల్లా యేసేబు, ఎస్.నాగార్జున, పి.కిరణ్ కుమార్, పి.వినీష్ పాల్గొన్నారు.

శనివారపుపేట విద్యార్థినులకు బహుమతులు


బహుమతులు అందుకున్న విద్యార్థినులు

ఏలూరు రూరల్: శనివారపుపేట జెడ్పీ స్కూల్ విద్యార్థినులు పలు పోటీల్లో విజయం సాధించి నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందుకున్నారని హెచ్ఎం ఎ.సర్వేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురష్కరించుకుని డీఎంహెచ్ఓ శాఖ నిర్వహించిన చిత్రలేఖనం విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థినులు సీహెచ్ ప్రణవి ద్వితీయ బహుమతి రూ.5 వేలు, డి.ప్రియాంక తృతీయ బహుమతి రూ.3 వేలు నగదు అందుకున్నట్టు పేర్కొన్నారు. వ్యాసరచనలో ఎస్‌కే నూర్‌సుమియా ప్రథమ బహుమతి రూ.10 వేలు, వక్తృత్వ పోటీల్లో 10వ తరగతి విద్యార్థిని కె.భవ్య తృతీయ బహుమతి రూ.3 వేలు అందుకున్నారని తెలిపారు. విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	24	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	14	చిక్కుడు కాయలు	60
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	54
వంకాయలు (తెలుపు)	30	ములక్కాడలు	15
బెండకాయలు	54	కంద	42
పచ్చిమిర్చి	30	బీట్‌రూట్	34
కాకర కాయలు	22	కీరా దోస	50
బీరకాయలు	48	ఫ్రెంచ్‌బీన్స్	54
బీరకాయలు (పందిరి)	--	అల్లం	68
క్యాబేజీ	18	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	34	పాలకూర	10
దొండకాయలు	34	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	08
గోరుచిక్కుడు	40	పుదీనా	05
దోసకాయలు	30	బఠాణి	60
ఆనబకాయ (1)	20-25	క్యాప్సికమ్	60
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	32

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	26
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	30
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	35
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	05
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	07
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	10
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	08
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	18
ఏలూరు - బీహెచ్ఈఎల్	22.15	34820	15
ఏలూరు -బీహెచ్ఈఎల్	09.00	4794	32
ఏలూరు -తిరుపతి	16.00	4830	33
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	33
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	32
ఏలూరు - బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	20.10	98513	32
ఏలూరు - బీహెచ్ఈఎల్	21.40	985037	32

బ్యాంకు ఉద్యోగుల నిరసన



ఏలూరు ఎస్‌బీఐ మెయిన్‌బ్రాంచి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ఏలూరు (టూటౌన్): ఈ నెల 30, 31 తేదీల్లో అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు సన్నాహకంగా బుధవారం లంచ్ అవర్‌లో ఏలూరులోని పలు బ్యాంకుల వద్ద ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. రిటైర్ ఉద్యోగుల పెన్షన్ సవరణ, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, వారానికి ఐదు రోజుల పని దినాలు, సిబ్బంది తక్షణ నియామకం, వేతన సవరణ వంటి సమస్యల పరిష్కారానికి సమ్మె చేయనున్నట్లు ఉద్యోగ సంఘం నాయకులు తెలిపారు. నిరసన కార్యక్రమాల్లో ఉద్యోగ సంఘాల నాయకులు దుగ్గిరాల శ్రీనివాస్, సుంకర శ్రీనివాసరావు, చంద్రశేఖర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యసహాయమాత దీవెనలు

దెందులూరు: పరిశుద్ధ నిత్యసహాయ మాత దీవెనలు అందరికీ ఉంటాయని ఫాదర్లు పేర్కొన్నారు. బుధవారం పోతునూరు ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ పి.డేవిడ్ అధ్యక్షతన ఫాదర్ రాజు, డేవిడ్ మరో ఆరుగురు ఫాదర్లు దివ్యబలిపూజ అర్పించారు. కార్యక్రమంలో ఆర్‌సీఎం సంఘపెద్దలు, మరియదళ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామంలోని అన్ని విభాగాల పెద్దలు, ఉపదేశీయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలరాజుకు పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని పరామర్శ


ఎమ్మెల్యే బాలరాజును పరామర్శించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని

ఏలూరు టౌన్: గుండె సంబంధిత సమస్యతో రాజమహేంద్రవరంలోని ప్రైవేటు హాస్పిటల్‌లో అత్యవసర చికిత్స పొందుతోన్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజును వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని బుధవారం ఉదయం పరామర్శించారు. గుండెకు స్టంట్ వేయించుకున్న బాలరాజు ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. బాలరాజు త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు సేవలు చేయాలని నాని ఆకాంక్షించారు.

మహిళా శిశు సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలి


కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న సూపర్‌వైజర్లు

ఏలూరు (మెట్రో): మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఏలూరు జోన్ పరిధిలో నియమితులైన 86 మంది గ్రేడ్-2 సూపర్ వైజర్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం తనను కలిసిన వారిని కలెక్టర్ అభినందించారు. మహిళా శిశు సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏలూరు జోన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కె.ఉమారాణి, ప్రాజెక్ట్ డైరెక్టర్ కేపీఎల్ పద్మావతి, విస్తరణాధికారి వి.మల్లిక, కార్యాలయ సిబ్బంది, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నిమ్మకాయల గ్రేడింగ్ మెషీన్ ప్రారంభం

పెదవేగి: నిమ్మ ఉత్పత్తులను అధునాతన టెక్నాలజీ మెషీన్ల ద్వారా గ్రేడింగ్ చేయడం ద్వారా రైతులు గిట్టుబాటు ధర పొందవచ్చని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. పెదవేగి మండలం లక్ష్మీపురంలో ఉన్న దెందులూరు మార్కెట్ యార్డ్‌లో రైతుల సౌకర్యార్థం మార్కెట్ కమిటీ కొనుగోలు చేసిన నిమ్మకాయల గ్రేడింగ్ మెషీన్‌ను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించి మాట్లాడారు. రానున్న రోజుల్లో రైతుల ఉత్పత్తుల నిల్వలకు కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు కూడా చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, సొసైటీ చైర్ పర్సన్ పెనుమాక వెంకట సుబ్బారావు, సచివాలయాల కన్వీనర్ కేసిన సతీష్ పాల్గొన్నారు.

సంస్కృత వేద పాఠశాల అభివృద్ధికి కృషి


ఎమ్మెల్యే నానికి వినతిపత్రం అందిస్తున్న పాఠశాల కార్యవర్గ సభ్యులు

ఏలూరు టౌన్: సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ అందరి బాధ్యతని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు పవర్‌పేటలోని హేలాపురి సంస్కృత స్మార్త ప్రయోగ పాఠశాల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ పాఠశాల కార్యవర్గ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నానికి వినతిపత్రం అందజేశారు. పాఠశాల భవనానికి తూర్పువైపున 600 గజాల స్థలాన్ని స్మార్త, వైదిక కార్యక్రమాలు, గోశాల, హోమశాల నిర్వహణకు 33 ఏళ్లలీజుకు ఇవ్వాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే నాని సానుకూలంగా స్పందించారని, పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. పాఠశాల అధ్యక్షుడు ఈదర వెంకటరమణ ప్రసాద్, కార్యదర్శి తూములూరి విశ్వనాథం, అధ్యాపకులు మైలవరపు లక్ష్మీనరసింహం, తదితరులు ఉన్నారు.

ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి


కలెక్టరేట్ వద్ద దీక్ష చేస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ, ఏఐటీయూసీ సంయుక్తంగా బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి చూపిస్తూ లాభాల బాటలో ఉందన్నారు. ఉక్కు కర్మాగారానికి సొంత నిధులు, గనులు కేటాయించి, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 30 కార్మిక సంఘాలు చేపట్టిన పోరాటం రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ దీక్ష చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు, ఉప్పులూరి హేమశంకర్, కంచర్ల గురవయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, పుప్పాల కన్నబాబు, మావూరి విజయ, చాట్ల పుల్లారావు, తొర్లపాటి బాబు, ఎంఏ హకీమ్, బళ్ల కనకదుర్గారావు, కడుపు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

ఏలూరు(మెట్రో): అర్హులంతా ఓటరుగా నమోదు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏవీఎస్ఎస్ మూర్తి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది, బీఎల్ఓలు, విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మూర్తి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 15,86,077 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 11,370 మంది మాత్రమే ఓటు హక్కు నమోదు చేయించుకున్నారని, మిగిలినవారూ నమోదు చేయించుకోవాలని సూచించారు. ఓటర్ల సంఖ్యలో సగటున 65 శాతం మాత్రమే తమ ఓటుహక్కు వినియోగించుకుంటున్నారని చెప్పారు. ఇటీవల వక్తృత్వ పోటీల్లో విజేతలయిన బాలబాలికలకు ప్రశంస పత్రాలను అందజేశారు. సీనియర్ సిటిజన్లు జె.కుటుంబరావు, ఆర్.రాజశేఖర్, పి.సూరమ్మలను శాలువ, పూల దండలతో సత్కరించారు. యువతకు ఓటరు గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ బాపిరాజు, తహసీల్దార్ సోమశేఖర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దారు ఎల్.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

హోదా సాధన, హామీల అమలే లక్ష్యం


సమర యాత్రకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలే లక్ష్యంగా నిర్వహించే విద్యార్థి, యువజన సంఘాల సమర యాత్రను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ఏలూరులో నిర్వహించించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కాకి నాని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.లెనిన్, ఏఐవైఎఫ్ నాయకుడు యు.హేమ శంకర్ మాట్లాడారు. సమర యాత్ర ఈ నెల 25 తేదీన హిందూపురం నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 4న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని ప్రకటించడం అప్రజాస్వామికమన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలని కోరారు. గిరిజన, సెంట్రల్, మైనింగ్ యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలన్నారు. కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని, విద్య, వైద్య సంస్థలు ఏర్పాటు చేయాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమర యాత్ర ఈ నెల 30న ఏలూరుకు చేరుతుందని, 31న ఉదయం 10 గంటలకు ఫైర్ స్టేషన్ సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా యాత్రకు కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు ఎం.క్రాంతి, టి.శివ, టి.ప్రశాంత్ పాల్గొన్నారు.